


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి


బుధవారం 24 డిసెంబర్ 2025 7 పేజీలు







## సర్పంచ్..మోజు తీరింది...
# అప్పులు మిగిలాయి..



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఎన్నికల మోజు తీరే.. అప్పులు మిగిలే అంటూ సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి చెందిన ఆయా పార్టీల అభ్యర్థులు మనోవేదనలకు గురవుతున్నారు. గ్రామంలో కొంత పలుకుబడి పేరున్న వ్యక్తులను, దశాబ్దాలుగా పార్టీలో పని చేస్తున్న నాయకులను ఆయా పార్టీల నేతలు ఎన్నికల బరిలోకి దింపారు. నిన్న, మొన్న వచ్చిన వాళ్లు ఎక్కడికో వెళ్లారు. నీకు వయస్సు అయిపోతుంది ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎదుగుతావు. నీకు ప్రజల్లో మంచి పేరు ఉంది. అంటూ వారిని పొగిడి పోటీకి ఉసిగొలిపారు. నామినేషన్ వేసిన రోజు నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు అభ్యర్థులు చేసిన అప్పులు ఇప్పుడు వారి మెడకు చుట్టుకున్నాయి..

2లో

- సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థుల మనోవేదన.
- గ్రామాన్ని బట్టి రూ.10 లక్షల నుండి 50 లక్షల వరకు ఖర్చు..
- గెలుపు కోసం భూములు, బంగారం, ప్లాట్లు తాకట్టు.
- ఓటమి తర్వాత కనీసం పలకరించని ముఖ్య నేతలు.

### భూభారతి పెండింగ్ దరఖాస్తులను
## సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి - అర్జీదారులతో ముఖాముఖి భేటీ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



భూభారతి పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన జక్రాన్పల్లి మండలం కేశ్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ గ్రామంలో పెండింగ్ లో ఉన్న భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలపై తహసిల్దార్, ఆర్.ఐ, ఇతర అధికారులతో సమీక్షించారు. దరఖాస్తులను పరిష్కరించే విషయమై నెలకొన్న ఇబ్బందులు, సాంకేతిక కారణాల గురించి రెవెన్యూ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని నివృత్తి చేస్తూ దరఖాస్తులను ఎలా పరిష్కరించాలనే విషయాలపై కలెక్టర్ సూచనలు చేశారు. భూ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి భూ హక్కులు కల్పించి సాంత్వన చేకూర్చాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం లక్ష్యం నెరవేరే విధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. అర్హులైన ప్రతి అర్జీదారుడి దరఖాస్తును పరిశీలిస్తూ, పరిష్కరించేందుకు అవకాశం ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తూ తగిన న్యాయం జరిగేలా మానవీయ కోణంలో పని చేయాలన్నారు. అర్హులైన వారిని పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సకాలంలో వారికి భూములపై హక్కులు కల్పించాలన్నారు. అనంతరం దరఖాస్తుదారులైన రైతులతో కూడా కలెక్టర్ ముఖాముఖిగా భేటీ అయి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరికీ భూభారతి చట్టంలోని నిబంధనలను అనుసరిస్తూ తప్పనిసరిగా భూములపై హక్కులు కల్పిస్తామని భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట గ్రామ సర్పంచ్ రవికుమార్, తహసిల్దార్ కిరణ్మయి, స్థానిక అధికారులు ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అధికారులు నియంత్రించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఇసుక కమిటీ (DLSC) సమావేశం జిల్లా స్థాయి అధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఇసుక, ఇతర చిన్న ఖనిజాల పై జిల్లా సర్వే రిపోర్ట్ డి ఎస్ ఆర్ తయారీ, దాని ఆమోదము యెక్క స్థితి ఇసుక , ఇతర ఖనిజాల అక్రమ రావణను నియత్రించడానికి జిల్లాలో ముఖ్యమైన కూడలిలో సీసీ కెమెరాలుల ఏర్పాటు గురించి,గత డిఎల్ఎస్సి లో ఉన్న అంశముల గురుంచి , మాగి, అచ్చంపేట్ (గ్రామాలు, నిజాంసాగర్ మండలములో ఉన్న ఇసుక లభ్యత గురుంచి క్లుప్తంగా చర్చించారు.ఈ సమావేశములో అదనపు కలెక్టర్ విక్టర్ ,సబ్ కలెక్టర్ కిరణ్మయి అడిషనల్ ఎస్పీ నరసింహ రెడ్డి, నాగేశ్, సహాయ సంచాలకులు గనులు ,భూగర్భ శాఖా, భూగర్భ జలశాఖ ,ఇతర సంబధిత కార్యాలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ధర్పల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి (మిగతా 2లో)

# సర్పంచ్....మోజు తీరింది.. అప్పులు మిగిలాయి..

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:

**- అప్పుల ఊబిలో అభ్యర్థులు..**

గెలుస్తామనే ధీమతో సర్పంచ్ అభ్యర్థులు అందినకాడికి అప్పులు చేశారు. స్థిరాస్తులు కొందరమ్ముకోగా మరి కొందరు తాకట్టు పెట్టారు. ఎన్నికల్లో ఓటమి చెందగానే చేసిన అప్పులు గుర్తుకు వచ్చి భయాందోళనకు గురవుతున్నారు. తమశక్తికి మించి ఎన్నికల్లో మందు, విందు, నగదు పంపిణీకి పెద్ద మొత్తంలో ఖర్చు చేసినా అభ్యర్థులు పరాజయం చెందడంతో ఆ కుటుంబాలకు ఎన్నికల అప్పులు మిగిలాయి..

**- పోటా పోటీగా ఖర్చు..**

కొద్దిగా ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో రూ. 50 లక్షలకు పైగా ఖర్చు చేయడం సర్పంచ్ ఎన్నికల వేడిని తెలియజేస్తుంది. అనుచరులు, ఆయా పార్టీల కార్యకర్తలు పలువురు చోటా నాయకులను ముందుకు తోయడంతో వారు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు. పోలింగ్ కు ముందు రోజు



రాత్రి ప్రత్యర్థులకు మందు, విందు పార్టీలతో పాటు ఖరీదైన బహుమతులు మటన్, చికెన్ మొబైల్ రిచార్జ్ ప్యాకేజీలు ఇచ్చారు. ఒక్క ఓటు కూడ మిస్ కావద్దన్న పట్టుదలతో వ్యూహాలు రచించారు. డిమాండ్ ఉన్న ఉన్న పంచాయతీల్లో ఒక్కో ఓటుకు రెండు వేల నుంచి ఐదు వేల వరకు కూడా ఇచ్చారు. మేజర్ గ్రామ పంచాయతీల్లో ఖర్చు కోటి రూపాయలు దాటడం గమనార్హం.. ఒక్కో చోట ఇద్దరు ముగ్గురు బరిలో ఉండడంతో పోటీ తీవ్రంగా మారి లెక్కకు మించి ఖర్చులు చేశారు.

**- కరువైన నేతల పలకరింపులు..**

లక్షలు ఖర్చు చేసి ఓటమి పాలైన అభ్యర్థులను ఆయా పార్టీల ముఖ్య నేతలు కనీసం పలకరించకపోవడం వారిని మరింత కలవర పెడుతుంది. భారీ మొత్తంలో అప్పులు చేసి ఖర్చు పెట్టుకొని బరిలో నిలిచి ఓటమిని చవిచూసిన అభ్యర్థులను సొంత పార్టీ ముఖ్య నేతల నుంచి కనీస ఓదార్పు లేకపోవడం వారిని మరింత ఆవేదన కలిగిస్తుంది. లక్షలు ఖర్చు చేసిన అభ్యర్థులు తెచ్చిన అప్పులను రాజీకయ భవిష్యత్తును తలచుకుంటూ తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌కు బలం

**- కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు -కండువా కప్పి ఆహ్వానించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి**

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో విస్తృత ఆదరణ పొందుతున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. నగరంలోని కంటేశ్వర్ బైపాస్ వద్ద గల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. పీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల రాజేశ్వర్ గౌడ్, వార్డు మెంబర్ మిద్దుల



నరేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ గ్రామ సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్తర్, షకీల్, హకీమ్, అజార్, గౌస్, రాజా, మహమ్మద్, సల్మాన్, షారుక్, సజీద్, అఫ్రోజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి మాట్లాడుతూ, "ప్రజలకు నేరుగా మేలు చేసే సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వానివే. అదే ప్రజల విశ్వాసానికి కారణం" అని అన్నారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళల అభ్యుదయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణా లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రుణమాఫీ, పంట బోనస్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్ర మంలో పీసీసీ కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, బర్దిపూర్ సర్పంచ్ భాస్కర్, కిషోర్, తూంపల్లి మహేందర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలను కూడా సమర్ధవంతంగా నిర్వహించాలి

**-కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గ్రామ పంచాయతీ ఎన్నికల తరహాలోనే రానున్న రోజుల్లో జరుగనున్న ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికలను కూడా సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు సక్సెస్ మీట్ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తూ, ఎన్నికల విధుల నిర్వహణ పట్ల ప్రతి దశలోనూ అధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరికీ తగిన సలహాలు, సూచనలు అందిస్తూ జిల్లాలో ఎన్నికలను సజావుగా జరిగేలా కృషి చేసిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిని



ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు ఎప్పుడు కూడా సవాళ్ళతో కూడుకుని ఉంటాయని అన్నారు. ఇదివరకు ఇవే ఎన్నికల విధులు నిర్వర్తించాము అని తేలికగా తీసుకోకుండా, ఎప్పటికప్పుడు ఎన్నికల విధుల విషయంలో అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రతి అంశాన్ని శ్రద్ధగా ఆకళింపు చేసుకుని అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని సూచించారు. పంచాయతీ ఎన్నికలలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పని చేయడం వల్లే ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సజావుగా పూర్తి చేసుకోగాలిగామని అన్నారు. రానున్న ఎన్నికల విషయంలోనూ ఇదే స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ రావు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ సాయన్న, పంచాయతీ కార్యాలయ ఎ.ఓ రాజబాబు, డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ పన్నులను వసూలు చేయాలి

సూర్య- బిక్కనూర్

మండల కేంద్రంలోని స్థానిక ఎస్వీ గార్డెన్ కు సంబంధించి 8 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న లక్షలాది రూపాయల ప్రభుత్వ పన్నులను వసూలు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామపంచాయతీ కార్యానిర్వాహణాధికారి మహేష్ గౌడ్ కు వార్డు సభ్యులు కర్రొళ్ళ రాజు,గజ్జె వేణు కుమార్ లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫంక్షన్



హాల్ ను నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించి, 8 సంవత్సరాలుగా గ్రామానికి సంబంధించిన పన్నులు చెల్లించకుండా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని, ఫంక్షన్ హాల్ విస్తీర్ణాన్ని తనిఖీ చేసి వెంటనే పన్నులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమం,ఉపాధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటి పేజి తరువాయి)

భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరుతున్నాయని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి, వృత్తిపరమైన నైపుణ్యాభివృద్ధి కోర్సులు ప్రవేశపెట్టామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని, దేశంలోని అన్ని కులాలు, మతాలను సమానంగా చూసే పార్టీ కాంగ్రెస్టేనని పేర్కొన్నారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసి రూ.20 వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు. స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అన్ని మతాలను సామరస్యంగా చూస్తూ సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్టేనని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన క్రిస్టియన్‌ల కోసం కమ్యూనిటీ హాళ్లను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే సమాధుల కోసం స్థలం కావాలన్న అభ్యర్థనపై స్పందించిన ఎమ్మెల్యే, త్వరలో ప్రభుత్వ భూమిని సేకరించి సమాధి స్థలాన్ని కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. మహిళల కోసం వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. అనంతరం భారీ కేకును కట్ చేసి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేందర్, వివిధ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ధర్పల్లి సర్పంచ్ చెలిమెలి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజ్, సీనియర్ నాయకులు, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు, ఫాదర్లు, క్రిస్టియన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని జీవాల పెంపకదారులు నట్టల నివారణ మందులను వేయించాలి

**-జిల్లా పశు వైద్యాధికారి**

సూర్య రెంజల్



జిల్లాలో ఉన్నటువంటి జీవాలను పెంచి పోషించే పెంపకదారులు నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశు వైద్యాధికారి మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గంగాధరయ్య అన్నారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలో గొర్రెల మేకల నట్టల నివారణ పంపిణీ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిరుపతి లలిత సమక్షంలో గొర్రెల మేకలకు నటన నివారణ మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ...జీవాల పెంపకం దారులకు నట్టల మందులు వాటి ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. అలాగే జిల్లాలోని జీవాల పెంపకందారు లందరూ ఈ నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. రెంజల్ మండల కేంద్రంలోని గొర్రెలు 2620,మేకలు 1698 లకు నట్టల మందులు త్రాగించినట్లు మండల పరిషత్ వైద్యాధికారి డాక్టర్ విటల్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు Dr బస్వారెడ్డి, జూనియర్ పశువైద్య అధికారులు నాగరత్నం, గంగరాజు, పశువైద్య సిబ్బంది లక్ష్మణ్, సావిత్రి, గొర్రెల మేకల పెంపకందారులు దేవాయి, లక్ష్మణ్, బొర్రా రవి,పెద్ద హన్మడ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

సూర్య- బిక్కనూర్



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పట్టణ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ చెప్పారు. మంగళవారం పట్టణంలోని పలువురి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి,నాయకులు తాటిపాముల లింబాద్రి జనార్ధన్, గంగల భూమయ్య, గ్రామపంచాయతీ ఈవో మహేష్ గౌడ్ వార్డు మెంబర్ బసగల చంద్రకళ,ఆకుల రవి, జోర్రిగల మాధురి, సార్గు దీప తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న సంఘం టీఎన్జీవోస్

## - టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**

ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఉద్యోగ సంఘం టీఎన్జీవోస్ మాత్రమేన అని జిల్లా టిఎన్జి ఓస్ అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారంకామారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ ఏఈఓల సభ్యత్వం టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నమోదు చేశారు.టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ ఏఈఓల సభ్యత్వ నమోదు కార్యక్రమము టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన టిఎన్జీవోస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖలో ఏఈఓగా కామారెడ్డి జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న



ఉద్యోగులు టీఎన్జీవోస్ సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది. 80 సంవత్సరాల చరిత్ర కలిగి ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న టీఎన్జీఓస్ సంఘంలో సభ్యత్వం తీసుకోవడం అనేది మా అదృష్టంగా భావిస్తున్నాము అని తెలిపారు. భవిష్యత్తులో కూడా పెన్షనర్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగుల. పెండింగ్ బిల్లులు, పి ఆర్ సి, . డి ఎ లు , ఆరోగ్యకార్డులు, వివిధ సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారానికి టిఎన్జీవోస్ యూనియన్ మాత్రమే కృషి చేస్తోందని ఉద్యోగులు నమ్మకంతో ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు. జిల్లా సహాధ్యక్షులు ఎమ్ చక్రధర్, జిల్లా కేంద్ర సంగం బాధ్యులు కే శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జే శ్రావణ్ కుమార్, అర్బన్ తాలూకా అధ్యక్షులు కె శ్రీనివాస్ రెడ్డి, దోమకొండ యూనిట్ అధ్యక్షులు భూపాల్ సంతోష్, యెల్లారెడ్డి తాలూకా యూనిట్ ట్రెజరర్ యు రవీందర్, కామారెడ్డి ఉద్యోగులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఆశ వర్కర్ల డిమాండ్

## - పిహెచ్సి డాక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

**సూర్య , నాగిరెడ్డి పేట్**



ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశ వర్కర్లు డాక్టర్ సృజన్ కుమార్, కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, స్థానిక ఎలక్షన్ డ్యూటీ బిల్లులు, పల్స్ పోలియో బిల్లులు వెంటనే చెల్లించాలని ఆశ వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ప్రతి నెలా రూ.18 వేల స్థిర వేతనం చెల్లించాలని,గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించాలి

**సూర్య రెంజల్**



పాఠశాలలోని విద్యార్థులకు మెరుగైన విద్య బోధనను అందించాలని స్థానిక సర్పంచ్ లచ్చవార్ సుహాసిని అన్నారు. మండలంలోని సాటాపూర్ గ్రామంలోని తెలుగు మీడియం మరియు ఉర్దూ మీడియం పాఠశాలలను స్థానిక సర్పంచ్ మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులతో విద్య బోధన మరియు మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించిన మౌలిక వసతుల మరియు సౌకర్యాలపై సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్య బోధనను అందించాలని సూచించారు. పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తనిఖీ నిర్వహణలో ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, వార్డు సభ్యులు అశోక్, విజయ, మారుతి, అనిల్, సాయిలు, మధు, స్థానికులు గోపికృష్ణ, సంతోష్, ఉపాధ్యాయలు తదితరులు ఉన్నారు.

## మత్స్య సంపదను పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**సూర్య- బిక్కనూర్**



మత్స్య సంపదను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున మత్స్య సహకార శాఖ ఆధ్వర్యంలో ఉచిత చేపల పంపిణీ చేపడుతున్నట్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. మంగళవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన మత్స్యకారులకు 80 వేల చేప పిల్లలను పంపిణీ చేశారు. అనంతరం పంపిణీ చేసిన చేప పిల్లలను గ్రామ శివారులోని ఆపారంచెరువులో వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చేపూరి రాణిరాజు, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, విడిసి అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మత్స్య సహకార సంఘం వైస్ చైర్మన్ తేలు రాజస్వామి, డైరెక్టర్లు ధర్మస్వామి, పొన్నాల రంజిత్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గ సభ్యులు అంకితభావంతో పనిచేయాలి

## - మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపిం చిన ప్రజలకు పాలకులు అందుబాటు లో ఉండి అంకితభావంతో పనిచే యాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్ చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పట్టణ సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన రేఖ సుదర్శన్ ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కుల మాజీ సర్పంచ్ నారాగౌడ్, పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు తాటిపాముల లింబాద్రి,జనార్ధన్ రెడ్డి, గంగల భూమయ్య,వార్డు మెంబర్ ఆకుల రవి మద్దూరిరవి,కిరణ్,కర్నాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు

**-జిల్లా రవాణా శాఖ అధికారి**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



జిల్లాలో ఆటో రిక్షాల ద్వారా ప్రయాణించే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా రవాణా అధికారి కీలక సూచనలు చేశారు. ఆటో రిక్షాల్లో పెద్దవారు ముగ్గురికి మించి ప్రయాణించరా దని, పిల్లలు ఆరుగురికి మించి ఎక్కించకూడదని ఆయన స్పష్టం చేశారు. వాహ నాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే విధంగా ఉండాలని, డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఆటో నడుపుతున్న సమయంలో డ్రైవర్ పక్కన మరెవరూ కూర్చుని ప్రయాణించరాదని హెచ్చరించారు. పరిమితికి మించి ప్రయాణి కులను ఎక్కించినా, అవసరమైన ధ్రువపత్రాలు లేకపోయినా సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి తెలిపారు.అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితంగా ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని గమనించాలని, రహదారి భద్రత నియమాలను పాటించేందుకు రవాణా శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గ్రంథాలయ శాస్త్ర విభాగం ఇన్‌చార్జి హెచ్ఓడీగా రాజంపేట వాసి

**సూర్య రాజంపేట**



రాజంపేట మిత్రుడికి హెచ్ఓడీ (ఇన్‌చార్జి) బాధ్యతలు రాజంపేట మండల కేంద్రానికి చెందిన బస్వాపురం రాజగౌడ్ డా. బీ.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం గ్రంథాలయ సమాచార శాస్త్ర విభాగంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూ, తాజాగా అదే విభాగానికి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ (ఇన్‌చార్జి)గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాజంపేటకు చెందిన మిత్రబృందం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# ఆత్మకూరు సర్పంచ్ ఉమ్మన్నగారి లక్ష్మి కి ఘన సన్మానం

**సూర్య , నాగిరెడ్డి పేట్**



మండలంలోని ఆత్మకూరు గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన ఉమ్మన్నగారి లక్ష్మి, కి వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి, సుభాన్ రెడ్డి, ల ను మాజీ జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామ ప్రజల మధ్య నిత్యం ఉంటూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమిష్టి కృషితో ఆత్మకూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ విజయ్ వసంత రెడ్డి మన్మోహన్ రెడ్డి వెంకట్ రెడ్డి, రాజు, నాయకులు గ్రామస్తులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు అమలు చేయాలి

## - ఆశా వర్కర్స్ యూనియన్

**సూర్య- బిక్కనూర్**



ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎదుట ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, మండల వైద్యురాలు దివ్య కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ సంఘ అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనాలు అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వేకు సంబంధించిన డబ్బులను వెంటనే విడుదల చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంతోష్ నాయక్



**సూర్య కామారెడ్డి టౌన్**

బహుజన టీచర్స్ ఫెడరేషన్ (బీటీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జక్రాన్పల్లి మండలంలోని కేశ్పల్లి ఉపాధ్యాయుడు సంతోష్ నాయక్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. హైదరాబాద్ లో బహుజన్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శుల తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రనూతన కమిటీ ఎన్నికల్లో జిల్లా మెగావత్ సంతోష్నాయక్ ఎంపిక కావడంతో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగం శ్రీశైలం, సిరిగిరి తిరుపతి, సాయి కు మార్, గైని శంకర్ హర్షంవ్యక్తం చేశారు. ఉపాధ్యాయు ల సమ స్యల పరిష్కారా నికి కృషి చేస్తానని సంతో ష్నాయక్ తెలిపారు.

# కాకతీయ ఒలింపియాడ్ స్కూల్స్ ఆధ్వర్యంలో "జాతీయ గణిత దినోత్సవం

**సూర్య ఇందూరు**

కాకతీయ ఒలింపియాడ్ స్కూల్స్, నిజామాబాద్ వారు "జాతీయ గణిత దినోత్సవం" సందర్భంగా తమ విద్యార్థుల విద్యా ప్రతిభా పాటవాలను పెంపొందించేందుకు శ్రీ రామ గార్డెన్స్, నిజామాబాద్‌లో డిసెంబర్ 22, 23, 24 తేదీలలో మూడు రోజుల పాటు గణితం,సైన్స్ మరియు లాంగ్వేజ్‌లలో అకాడమిక్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం రెండవ రోజు కూడా ఘన విజయంతో కొనసాగింది.విద్యార్థుల మేధస్సు, నైపుణ్యాలను పెంపొందించేందుకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నోత్తరాల వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అత్యాధునిక ఐఐటి సిలబస్ ఆధారంగా గణిత ప్రతిభను పరీక్షించేందుకు నిర్వహించిన "మ్యాథ్స్ రత్న" పోటీలలో గణితానికి సంబంధించిన ప్రశ్నలను విద్యార్థులు ఎదుర్కొన్న తీరు అమోఘమని న్యాయనిర్ణేతలు ప్రశంసించారు. భాషా నైపుణ్యాలను వెలికితీసే "స్పెల్‌థాన్"లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. తమ ఆలోచనలను క్రమబద్ధంగా వ్యక్తపరచే "టెడ్ కాకతీయ" కార్యక్రమంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలలో విద్యార్థులు అనన్యమైన వాదనా పటిమను ప్రదర్శించారు.అన్ని సబ్జెక్టులలో పోటీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు నిర్వహించిన



"క్విజ్‌థాన్"లో విద్యార్థులు జట్లుగా ఏర్పడి ఐకమత్యంతో పోటీపడ్డారు.ఆయా విభాగాలలో, ముఖ్యంగా మ్యాథ్స్‌కు సంబంధించిన ప్రశ్నలలో విద్యార్థులు చూపిన ప్రతిభకు, స్పెల్లింగ్స్ మరియు కమ్యూనికేషన్‌లో పిల్లలు ప్రదర్శించిన వాగ్ధాటికి న్యాయనిర్ణేతలు మరియు ముఖ్య అతిథులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన కొన్ని రౌండ్లలో విజయం సాధించిన జట్లు ఈరోజు మరిన్ని రౌండ్లలో పోటీపడి, రేపు జరిగే ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. ఈ సందర్భంగా కాకతీయ ఒలింపియాడ్ స్కూల్స్ డైరెక్టర్: రామోజీ రావు మాట్లాడుతూ... నిజామాబాద్ పట్టణంలో తొలిసారిగా ఈ తరహా అకాడమిక్ మహోత్సవాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులు ఇంత వేగంగా,ఖచ్చితంగా మ్యాథ్స్ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం,అలాగే ఇంగ్లీష్,తెలుగు, హిందీ భాషలలోని కష్టమైన పదాల స్పెల్లింగ్స్‌ను కూడా చాలా వేగంగా,సరిగ్గా చెప్పడం చూస్తే ఎంతో ముచ్చటగా ఉందని అన్నారు. "విద్య అనేది కేవలం పుస్తకాల పరిమితమే కాకుండా, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించేదిగా ఉండాలి. అకాడమిక్ మహోత్సవం అలాంటి ప్రయత్నంలో ఒక ముఖ్యమైన అడుగు" అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభతో తల్లిదండ్రులకు, పాఠశాలకు గొప్ప పేరు తీసుకురావాలని ఆశించారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో కాకతీయ ఒలింపియాడ్ స్కూల్స్ డైరెక్టర్ రజినీకాంత్ మాట్లాడుతూ,ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మా విద్యార్థుల్లో గణిత మరియు సైన్స్ విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించి,వారిలో అంతర్జాతీయ స్థాయి ప్రతిభను అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ అకాడమిక్ మహోత్సవంలో కాకతీయ విద్యా సంస్థల అన్ని బ్రాంచీలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా, తల్లిదండ్రులు కూడా పూర్తి సహకారం అందిస్తున్నందుకు ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాఠశాలలో మ్యాథమెటిక్స్ దినోత్సవం

**సూర్య వేల్పూర్**





మ్యాథమెటిక్స్ డే సందర్భంగా అంక్సాపూర్ ఉన్నత పాఠశాల యందు వివిధ రకాల పోటీలు విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ గారి జీవిత చరిత్రపై ఉపన్యసించారు. అదేవిధంగా శ్రీనివాస రామానుజన్ గారి ఫోటోను డ్రాయింగ్ కాంపిటీషన్ ఏర్పాటు చేయడం జరిగింది విద్యార్థులకు గణితం పై పట్టు సాధించడం కోసం క్విజ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది. అంకెలను పాడే క్రమంలో సూడో కాంపిటీషన్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ విధంగా మ్యాథమెటిక్స్ డే సందర్భంగా అనేక రకాల పోటీలు విద్యార్థులకు నిర్వహించి వారికి ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేయడం జరిగింది ఈ పోటీలలో విజేతలైన రుద్ర తేజ గ్రూప్ మరియు రక్షిత్ గ్రూప్ వారికి బహుమతులు అందజేయడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయ బృందం కే రవి చందర్ పి రఘునాథ్ మరియు కె దేవరాజులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో గణితం అనేది చాలా అవసరమని నిత్యవసరమని ఉన్నత స్థాయికి పోవాలంటే గణితంపై పట్టుండాలని గణితంపై ఇష్టముంటే ఇతర సబ్జెక్టులు సులభతరం అవుతాయని దాని ద్వారా అన్ని రకాల విజయాలు కలుగుతాయని అంతే కాకుండా రామానుజన్ జీవిత చరిత్రలు కూడా తెలపడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయ బృందం కాంతయ్య రాజేంద్ర శ్రీలక్ష్మి సదాశి వినోద్ దేవ సుకన్య జాన్సన్ వేణుగోపాల్ రెడ్డి మరియు సి ఆర్ పి మూర్తి రాజు విద్యార్థి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## గ్రామ సర్పంచ్ ను సన్మానించిన కారోబర్లు

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం బస్సాపూర్ గ్రామంలో నూతనంగా సర్పంచ్ ఎన్నికైన శ్రీనివాసును బాల్కొండ మండల కరోబార్ల అధ్యక్షుడు కలీం ఉపాధ్యక్షుడు రాజు, సభ్యులు కలసి సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, భూమన్న, గణేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచులు గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

**- కాంగ్రెస్ సర్పంచ్ లను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు**

**సూర్య , నాగిరెడ్డి పేట్**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి పదవి బాధ్యతలు స్వీకరించిన మండల నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ అన్నారు, మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 18 మంది కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను ఉప సర్పంచ్లు వార్డు సభ్యులను, ధర్మ రెడ్డి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సర్పంచులు గ్రామ ప్రజల మధ్య నిత్యం ఉంటూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అదేవిధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ మాజీ చైర్మన్ అకిడి గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంచంద్రారెడ్డి, విట్టల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు, మండల ప్రధాన కార్యదర్శి దివిటి కృష్ణయ్య, నాయకులు శ్రీరామ్ గౌడ్, గంపల వెంకయ్య, బాల్ రెడ్డి, గులం హుస్సేన్, కుమార్, గణేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డ్ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిజాం షుగర్స్ మూసివేతకు పదేళ్లు

**సూర్య బోధన్**



బోధన్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూసివేతకు డిసెంబరు 23తో పదేళ్ళు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా కార్మికులు నల్ల బ్యాడ్జిలతో బ్లాక్ డే నిర్వహించారు. పదేళ్ళుగా వేతనాలు, గ్రాట్యుటి, బెనిఫిట్స్ ఇవ్వలేదని యూనియన్ నేతలు ఆరోపించారు. ఫ్యాక్టరీలు పున: ప్రారంభించాలని లేదా కార్మికులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ అరిగే ధర్మతేజ

**సూర్య,బీర్కూర్**



ప్రమాణ స్వీకారం అయిన మొదటి రోజే అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ ధర్మతేజ తెలిపారు. ఎన్నికల హామీలలో భాగంగ ఇందిరా కాలనీలో నీటి సమస్య ఉందని తెలుసుకొని మంచి నీరు బోర్ వేయించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామంలో ముఖ్యంగా మంచి నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించడానికి ముందుంటానని ఇతర ఏ సమస్యలైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. పేద ప్రజల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని గ్రామంలో అర్హులైన పేద వారికి ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో ఉన్నటువంటి జ్యోతిబాపూలే, కస్తూర్బా, జిల్లా పరిషత్ పాఠశాలలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట వార్డు సభ్యులు నాయకులు ఉన్నారు.

## రోడ్లపై పశువులను నిలిపి వినూత్న నిరసన

**సూర్య బోధన్**



ఇసుక రవాణాపై సాలూర మండలం తగ్గెల్లి గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వినూత్నంగా నిరసన తెలిపారు. పశువులను రోడ్డుపై నిలిపి.. గ్రామంలో నిత్యం ఇసుక అక్రమ రవాణా కారణంగా వాహనాలు ఎక్కువ సంఖ్యలో తిరుగుతున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. దీంతో తాము పొలాలకు పశువులను తీసుకెళ్లాలంటే ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. దీంతో వారు మంగళవారం వినూత్నంగా నిరసన తెలిపారు. తమ పశువులను రోడ్డుపైనే నిలిపి ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ సరిహద్దులోని మంజీర నది నుంచి వందల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుక నింపుకొని వెళ్తున్నాయన్నారు. రహదారి ఇరుకుగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని.. ఎవరికి చెప్పినా పట్టించుకోవట్లేదని వివరించారు. రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు పశువులను నిలిపి ఇసుక రవాణాలను అడ్డుకున్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ

**సూర్య వేల్పూర్**



2025-26 గాను కాంగ్రెస్ ప్రభు త్వం ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలో భాగంగా ఈరోజు వేల్పూర్ మండలంలోని 14 గ్రామాలలో గల 40 చెరువులలో మొత్తం 10,00000 పదిలక్షల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగిందనీ వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రతి చెరువులో వేయడానికి సిద్ధం చేసినట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, వేల్పూర్ సర్పంచ్ అశోక్, ఉప సర్పం చ్ బాలయ్య, ఫిషర్ మ్యాన్ ఫీల్డ్ ఆఫీసర్ నగేష్,పంచాయతీ సెక్రటరీ వినోద్,డైరెక్ట్ నరేందర్, రాజేందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రమణ, రాజేందర్ జిల్లా జనరల్ సెక్రటరీ దామోదర్ గౌడ్ యూత్ మండల్ అధ్య క్షులు వెంకటేష్ గౌడ్, సినియర్ నాయకులు చరణ్ వేల్పూర్ రేవంత్ రెడ్డి, హరికిషన్, వేల్పూర్ ఫిషర్ మ్యాన్ ప్రెసిడెంట్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## గౌరీ సమేత ఓంకారాలేశ్వరం దర్శించుకున్న కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

**సూర్య కామారెడ్డి టౌన్.**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జయప్రకాష్ నారాయణ కాలనీలో గౌరీ సమేత ఓంకారాలేశ్వరం ఆలయమును దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్. ఆలయ కమిటీ జిల్లా అధ్యక్షులకు ఘనంగా స్వాగతం పలికి, ఏలే మల్లికార్జున్ స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ ప్రెసిడెంట్ కపిల ప్రభాకర్ , డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ను సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన, గ్రంథాలయాన్ని వెంటనే తరలించాలి

## - భాజపా నాయకుల డిమాండ్

సూర్య బాన్సువాడరూరల్



బాన్సువాడ పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలోమౌ లిక వసతులు లేకపోవడం,స్టేడియం ప్రాంగణంలోనే బస్తీ దవాఖాన, గ్రంథా లయాన్ని కొనసాగించడం వల్ల క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక భాజపా నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రంథాల యానికి వచ్చే నిరుద్యోగ యువత కూడా అనేక సమస్యలు ఎదుర్కొంటోందని తెలిపారు.ఈ అం శంపై భాజపా నాయకులు జిల్లా క్రీడల అధికారికి ఫిర్యాదు చేయగా,మంగళవారం జిల్లా క్రీడల అధికారి వెంకటేశ్వర్ గౌడ్ మినీ స్టేడియాన్ని సందర్శించి, అక్కడ కొనసాగుతున్న గ్రంథా లయం,బస్తీ దవాఖానను పరిశీలించారు.ఈ సందర్భంగా పరిస్థితిని పరిశీలించి ఉన్నతాధి కారులకు నివేదిక అంద జేస్తానని ఆయన భాజ పానాయ కులకుహామీఇచ్చారు.భాజపా నాయకులు మాట్లాడుతూ, క్రీడల అవసరాల కోసంవినియోగించాల్సిన మినీ స్టేడియంలో గ్రంథాలయం, బస్తీ దవాఖాన కొనసా గించడం సరైన విధానంకాదన్నారు.ముఖ్యంగా గ్రంథా లయానికి ప్రత్యేక భవన నిర్మా ణానికి రూ.43 లక్షలు నిధులు మంజూరై రెండేళ్ల గడుస్తు న్నప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభించక పోవడందౌర్భాగ్యమని విమర్శించారు.అదే విధంగా బస్తీ దవాఖాన పేరుతో రూ.13 లక్షలు మం జూరైనా, ప్రత్యేక భవనం ఏర్పాటు చేయకుండా మినీ స్టేడియం లోనే కొనసాగించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గ్రంథాలయానికి ఉద్యోగాల సాధన కోసం ఎక్కు వగా నిరుద్యోగ యువత వస్తుండగా, దవాఖానకు వచ్చే రోగు లు రావడంలో ఇబ్బందులు ఎదుర వుతున్నాయని తెలి పారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యమే నీరుగారుతోందని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి,బస్తీ దవాఖాన, గ్రంథాలయాన్ని మినీ స్టేడియం నుంచి తరలించి, స్టేడియా న్ని పూర్తిగా క్రీడల అవసరాలకే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని భాజపా నాయకులు కోరారు. అలాగే మినీ స్టేడియాన్ని సమయ పాల నతో నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా క్రీడల అధికారికి వినతిపత్రం అందజే శారు.ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుప్తి ప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, నాయకులు పాశం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ లో ఘనంగా సపోస్ క్రిస్మస్ వేడుకలు

సూర్య ఇందూరు



నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సపోస్ క్రిస్మస్ వేడుకలను ప్రెస్ క్లబ్ ఆవరణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని సి ఎస్ ఐ సెంటినరీ చర్చ్ బృందం క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు.భక్తి పాటలతో అలరించారు వేడుకలలో చర్చి ఫాదర్ రెవరెండ్ కృపాకర్ దైవ సందేశాన్ని అందిస్తూ కుల మతాలకు అతీతంగా ప్రెస్ క్లబ్ లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం సంతోషకరం అన్నారు.ఈ సందర్భంగా ఏసుక్రీస్తు ప్రభువు జనన రహస్యాన్ని వివరిస్తూ అందరూ ప్రేమ పూర్వకంగా ఒకరినొకరు సోదర భావంతో మెలగాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టులుసత్యమైన వార్తలను సమాచారాన్ని ప్రజలను అందించాలనిసమాజ నిర్మాణంలో హాగస్వామ్యులు కావాలని ఉద్బోధిం చారు.దైవ సందేశాన్ని అందించిన అనంతరం అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రెస్ క్లబ్ కార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ప్రెస్ క్లబ్ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. పండుగలను నిర్వహించుకోవడం ఆనవాయితీ అని ఏసుప్రభు దీవెనలు అందరికీ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఎస్సి షెడ్యూల్ చర్చ్ కళాబృందం పాటలతో ఘనంగా ప్రభువుకు స్తుతి ఆరాధన జరిపించారు . అనంతరం సిఎస్ఐ చర్చి ఫాదర్ ప్రెస్ క్లబ్ సభ్యులు అందరూ కలిసి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు . వేడుకలలో సిఎస్ఐ సెండ్ యువర్ చర్చ్ సెక్రటరీ ప్రసన్నకుమార్, జయప్రసాద్,ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్,ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు, పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఆటస్థలం అభివృద్ధికి 25 వేల విరాళం

సూర్య , నాగిరెడ్డిపేట్



మండల కేంద్రంలోని గోపాల్ పేట్ తెలంగాణ మోడల్ స్కూల్ ఆట స్థలం అభివృద్ధి కోసం మండలంలోని కన్నా రెడ్డి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకుడుబిసి సంఘం కార్యదర్శి పేరుపల్లి సాయిబాబా 25 వేల రూపాయల విరాళం అందజేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు. మోడల్ స్కూల్, కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు అనువైన ఆట స్థలం లేకపోవడంతో, టిప్పర్లతో మొరం మట్టి వేయించి జెసిబి తో చదును చేయించి విద్యార్థుల కోసం ఆట స్థలాన్ని సాయిబాబా అభివృద్ధి చేయించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి నుండి ఇంటర్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి మూడు టాపర్ విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైన బహుమతులు అందిస్తామని సాయిబాబా ప్రకటించినట్లు తెలిపారు. ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ లక్ష్యంతో చదివి, పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సాయిబాబా కోరారు. పాఠశాలకు 25 వేల రూపాయల ఖర్చుతో ఆటస్థలం అభివృద్ధి చేసిన సందర్భంగా సాయి బాబా ను పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్నా రెడ్డి సర్పంచ్ సాయిలు, నాయకులు దుర్గేష్, వెంకటేష్, మహేందర్, బాలకృష్ణ, నాగరాజు, లక్ష్మీనారాయణ, రమేష్, గోపి, పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి

### -జిల్లా వైద్యాధికారి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



కామారెడ్డి జిల్లాస్థా యి అడ్వైజరి పిసిపి ఎండిటి సమావేశము మంగళవారం రోజున జిల్లా వైద్య శాఖ అధికారిని ఛాంబర్ లో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్య మాట్లాడుతూ ప్రతినెల స్కానింగ్ సెంటర్లను పిఓ, డిప్యూటీ డిఎంహెచ్వో అధికారులు తప్పనిసరిగా సందర్శించి వారి వారి స్కానింగ్ సెంటర్లలో సెంటర్లో పామ్ ఎఫ్ లను, రిజిస్టర్స్ ను వెరిఫై చేస్తూ వారికి తగిన సూచనలు చేయవలసిందిగా కోరడమైనది అదేవిధంగా పిసిపిని టాక్ ను అతిక్రమిస్తే అతిక్రమిస్తే షోకాజ్ నోటీసులను జారీ చేయవలసిందిగా ఆదేశించారు. జిల్లా అంతట పాఠశాలలో కళాశాలలో మరియు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సమావేశాలలో భేటీ బచావో బేటి పడావో అనే అంశంపై అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో నాలుగు స్కానింగ్ సెంటర్ల పర్మిషన్ గురించి చర్చించి పర్మిషన్ కొరకు డిస్ట్రిక్ట్ అప్రోప్రైట్ అథారిటీ అథారిటీ కమిటీకి అప్రూవల్ కొరకు పంపించవలసిందిగా ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినచో బీసీ పెనిమిటి ఆక్ట్ ప్రకారము కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైనచో ఆ స్కానింగ్ సెంటర్ను సీజ్ చేయడం కూడా చేయడం కూడా జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్ , హేమీమా గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య డాక్టర్ శిరీష ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్ సఖి కోఆర్డినేటర్ కవిత డెమో వేణుగోపాల్ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీధర్ హెచ్ ఓ చలపతి జూనియర్ అసిస్టెంట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చు

### -వీడియో కాన్ఫరెన్స్ లో డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ గోపి

సూర్య,లింగంపేట్



మొబైల్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చని వీడియో కాన్ఫరెన్స్ లో డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ గోపి వివరించారు. మంగళవారం లింగంపేట్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ అధికారులు,మండల రైతులకు ఆయన పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఇంతకు ముందులాగా రైతులు యూరియా కొరకు క్యూలైన్లో నిలబడి ఇబ్బందులు పడ్డ రోజులు ఇప్పుడు ఉండబోదని ఫోన్ ఆప్ తో ఓటిపి ఇవ్వడం ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకోవచ్చన్నారు. బుక్ చేసుకున్న 24 గంటల్లో యూరియా తెచ్చుకోవచ్చని తెలిపారు.మండలంలోని ఎరువుల లైసెన్స్ కలిగిన షాపులో అయినా బుక్ చేసుకుని యూరియా తీసుకోవచ్చని అన్నారు. ఎంత స్టాక్ ఉంది అనే దాన్నిబట్టి ఎంచుకున్న షాపులో తీసుకోవాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మొబైల్ యాప్ గురించి జిపిఓ లకు,వివోఏలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రాకేష్,నవ్య,రవి మండల జీపీవోలు,వివోలు రైతులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ 47 వ డివిజన్ ను సందర్శించిన నూడా చైర్మెన్

సూర్య ఇందూరు



నిజామాబాద్ నగరంలోని 47 డివిజన్లో స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నూడా చైర్మన్ కేశ వేణు డివిజన్ ను పర్యటించారు. స్థానికులు డివిజన్ లోని డ్రైనేజ్ సమస్య మురుగు కాలువ మరియు మంచి నీటి సమస్య విషయంలో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నూడా చైర్మన్ పర్యటించారు.సమస్యలు తెలుసుకుని వెను వెంటనే పరిష్కారం చూపించే దిశగా సంబంధిత అధికారులకు చైర్మన్ సూచించారు.అపరిష్కృతంగా ఉన్న సమస్యలు విని వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ AE పావని,నగర అధ్యక్షుడు బొబ్బిలిబిరామకృష్ణ, శంభుని గుడి చైర్మన్: పూసల మధు,మాజి కార్పొరేటర్ గుంచేటి అరుణ్ తో పాటు కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో సన్మానం

### -రాష్ట్ర మాజీ జడ్పిటిసిల ఫోరం కార్యదర్శి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి

సూర్య ఎల్లారెడ్డి



కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామ పంచాయతీకి ఎన్నికైన సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ను మంగళవారం మాజీ జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమిష్టి కృషితో మాచాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ తో పాటు గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ ను తరలించాలని సంఘాల డిమాండ్

సూర్య బాల్కొండ/ ముప్కాల్



ముప్కాల్ మండలంలోని రెంజర్ల గ్రామం వైన్స్ ను అంగట్లో నుండి తరలించాలని కోరుతూ దళిత, మైనారిటీ, ఇందిరా కాలనీలా ప్రజల ఆందోళన మంగళవారం నెలకొంది. గ్రామంలోని సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళన కు వైన్సే అక్కడ పెట్టాలనే విడిసి కుట్ర పూరితమైన ఆలోచన కారణమని తెలుస్తోంది. వైన్స్ అంగట్లో తప్ప ఏక్కడైనా పెట్టుకోవాలని ఎందుకంటే వైన్స్ పెట్టే స్థలానికి దగ్గర్లో పాఠశాల ఉందని, ఒక ఆసుపత్రి ఉందని, వైన్స్ ముందర ఒక కెనాల్ ఉందని అటు నుంచి ఇటు గర్భవతులకు,అటు నుండి పోయే ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రమాదం వుందని కోరారు.ప్రజా వాణి లో పిర్యాదు చేశామని,అధికారులకు చెప్పడం జరిగింది అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే మున్ముందు ధర్నా కు దారి తీస్తుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు,మైనారిటీ ,ఇందిరా కాలనీ ప్రజలు పాల్గొన్నారు.అన్ని సంఘాలు ఒప్పుకున్నాయి( విడిసి పెద్ద మనుషులు ) గ్రామంలో వైన్స్ ఎక్కడానికి అన్ని సంఘాలు ఒప్పుకున్నాయని ఒక్క దళిత సంఘం మాత్రం విడిసి లో లేదని రేంజర్ల వీడిసి పెద్దమనుషుల అంటున్నారు. ఏదైనా సమస్య ఉంటే అందరం కూర్చుని మాట్లాడుతామని తెలిపారు. బుధవారం వస్తున్నాము ( ఎక్సై సి ఐ ) : రేంజర్ల లో తలెత్తిన వైన్ సమస్యను పరిశీలించడానికి బుధవారం తమ శాఖ వస్తుందని అంతవరకు ఆందోళన చేయవద్దని కోరారు.

# ఆటో రిక్షాలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- రోడ్ ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించాలి
- ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పోలీస్, ట్రాన్స్పోర్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
-విద్యార్థులు పాఠశాలలకు ఎలా వస్తున్నారో ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలి
-జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రణాళికలతో యువత, విద్యార్థులు, ప్రజలలో అవగాహన కల్పించాలని మంగళవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ట్రాన్స్ పోర్ట్ అధికారిని ఆదేశించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాలో ఆటో రిక్షాల ద్వారా ప్రయాణించే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా రవాణా అధికారికి కీలక సూచనలు చేశారు. ఆటో రిక్షాలలో పెద్దవారు ముగ్గురికి మించి ప్రయాణించరాదని, అలాగే పిల్లలు ఆరుగురికి మించి ఎక్కించకూడదని స్పష్టం చేశారు. వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే విధంగా ఉండాలని, డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆదేశించారు. ఆటో నడుపుతున్న సమయంలో డ్రైవర్ పక్కన ఎవరూ కూర్చుని ప్రయాణించరాదని హెచ్చరించారు. నిర్దేశించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా, అవసరమైన ధ్రువపత్రాలు లేకపోయినా సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితంగా ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని గమనించాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలకు ఎలా వస్తున్నారు తెలుసుకోవాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి భద్రత నియమాల అమలుకు రవాణా శాఖకు సహకరించాలని కోరారు.

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిజాంబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం

**సూర్య ఇందూరు**



ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుబ్బ నిజామాబాదులో మంగళవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు యానం విజయకుమార్ హాజరై క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుఎ.పోషన్న SA(మ్యాథ్స్) ముదక్ పల్లి ZPHS నిజామాబాద్ రూరల్.జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు భోజన్న ఎస్ఎ ఇంగ్లీష్. కోశాధికారి బి.నాగ రావు ఎస్ఎ మ్యాథ్స్,జిహెచ్ఎస్ దుబ్బ నిజామాబాద్ అర్బన్ కార్యవర్గ ఎన్నిక అనంతరము ఈ సమావేశంలో ఈ తీర్మానంలో ప్రభుత్వానికి నివేదించడం అయినది.పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలి.పిఆర్సి నివేదికను బహిర్గతపరిచి అమలు చేయాలి.317 బాధితులందరికీ అన్ని కేటగిరీల వారికి న్యాయం చేయాలి. పదవి విరమణ పొందిన వారికి బెనిఫిట్స్ విడుదల చేయాలి.నెలవారి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి.వివిధ కేటగిరి పదోన్నతులు లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లలో పదోన్నతులతో భర్తీ చేయాలి.విద్యార్థుల స్కాలర్షిప్లు అన్ని రకాలైన పెండింగ్ బిల్లులను చెల్లించాలి.TET వాయిదా వేయాలి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గోలి లింగయ్య, ఎస్.గంగాధర్, ఎన్.ప్రభాకర్, సుధా గడపాలి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తాటి సుధాకర్,జిల్లా బాధ్యులు వై.రాజేశ్వర్,పి.రాజేశ్వర్,పి.పెద్దన్న మరియు తాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు గోపాల్ పేట్ విద్యార్థుల ఎంపిక

**సూర్య నాగిరెడ్డి పేట్**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సిహెచ్ వెన్నెల, పి మన శ్రీ, ఏ విష్ణువర్ధన్,ఏ దుర్గయ్య, లు రాష్ట్రస్థాయి సీనియర్ నెట్ బాల్ క్రీడాలకు ఎంపికైనట్లు మంగళవారం కామారెడ్డి జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్, సెక్రటరీ రఘు తెలిపారు, ఎంపికైన విద్యార్థులు ఈనెల 25 నుండి 27 వరకు మహబూబాద్ జిల్లాలోని కే సముద్రంలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొనన్నున్నట్లు వారు తెలిపారు.రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామ్ రెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సబత్ కృష్ణ, లు అభినందించారు. తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల హాజరు వ్యవస్థను బలోపేతం చేయాలి

-జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్ ప్రక్రియతో పాటు పంచాయితీ సెక్రటరీల హాజరు అంశాల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డీఎల్పీఓ ఎంపీడీఓ , ఎంపీఓ లు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మార్కవుట్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పంచాయితీ సెక్రటరీల హాజరు వ్యవస్థను కచ్చితంగా అమలు చేయాలని, రోజువారీ హాజరు పర్యవేక్షణను బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించరాదని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండలాల వారిగా పురోగతిని అడిగి తెలుసుకొని, మార్కవుట్ పనులను వేగవంతం చేయాలని అన్నారు. పంచాయితీ సెక్రటరీలు సమయపాలన పాటించేలా, ఉదయం ఫీల్డ్ కు వెళుతున్నారా లేదా ఆరా తీయాలని, ప్రతీ రోజు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొలాల వద్ద కురుమ కులస్తులను నియంత్రించాలి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో వ్యవసాయ క్షేత్రాల వద్ద కొందరు కురుమ కులస్తులు తమ ఇష్టానుసారం జీవాల కోసం చెట్లను నరికి వేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని,సీనియర్ నాయకుడు పెద్దబచ్చుగారి శ్రీధర్ రెడ్డి పంచాయతీ పాలక సభ్యులకు సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిద్దిరామేశ్వర ఆలయ సమీపంలో వ్యవసాయ క్షేత్రాల వద్ద వేపుగా పెరిగిన వేప చెట్లను గొర్రెల మేకల ఆహారం కోసం విచ్చలవిడిగా కొట్టివేస్తున్నారని, కష్టపడి పెంచుకున్న పూల చెట్లను కూడా వదలకుండా కొందరు చెట్ల నరికివేతకు గురి చేస్తున్నారని వెంటనే వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని ఆయన కోరారు.



## విశ్వ హిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**సూర్య ఎల్లారెడ్డి**



బాంగ్లాదేశ్ లో హిందువుల పైన జరుగుతున్న ఆరాచకాలకి నిరసనగా బాంగ్లాదేశ్ ప్రభుత్వ ఉగ్రవాదా దిష్టి బొమ్మ దహనం చేశారు ,బంగ్లాదేశ్ ప్రభుత్వం వారి పైన చర్యలు తీసుకోకపోతే భారత ప్రభుత్వం భారత సైన్యం ఊరుకునేది లేదని హెచ్చరించారు అలాగే వివిధ రాజకీయ నాయకులు వ్యక్తిగత స్వార్థం కోసం హిందువుల పైన జరుగుతున్న అరాచకాలను మరణ హోమాలను కూడా చూస్తూ నోరు మెదపకుండా ఉన్నారు పాలస్తీనా జై పాలస్తీనా జై అన్నటువంటి రాజకీయ నాయకులు ఈరోజు ఎక్కడికి వెళ్లారు ఈ హిందూ సమాజం పైన జరుగుతున్న దాడులు గుర్తుకు రావట్లేదా ఏమైనా అంటే సెక్యులర్ అని వాగడం తప్ప మరొకటి తెలియని ఈ సెక్యులర్ రాజకీయ నాయకులకి బుద్ధి చెప్పే రోజు ముందుందని బంగ్లాదేశ్లో జరిగిన సంఘటన మీ ఇంట్లో మీకు లేదా మీ వాళ్ళకి జరిగితే తప్ప మీరు బయటకు రారా అప్పుడు గాని మీరు హిందువులన్నీ మీకు గుర్తు రాదా హిందూ సమాజానికి ఆపద వచ్చింది అంటే ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా హిందూ సమాజం కోసం ప్రతి ఒక్క హిందూ బంధువు రాజకీయ నాయకుడు ఆలా కదలి ఒచ్చినాడే మనమంతా హిందువులాగా బ్రతక గలం అని లేదంటే బంగ్లాదేశ్ లో జరిగిన మరణ హోమం మన పైన కూడా జరిగే అవకాశం ఉంటుందని వి హెచ్ పి బజరంగ్దళ్ హెచ్చరిస్తుందిఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు వినోద్ కుమార్, తులసి దాస్, యాదగిరి, ప్రకాష్, రాజు అనిల్, బజరంగ్దళ్ కార్యకర్తలు అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బోర్గాం.పి హైస్కూల్లో గ్రంథాలయ పుస్తకాలు మరియు ర్యాక్ లు ఆవిష్కరణ కార్యక్రమం

**సూర్య మోపాల్**



లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి 320d హైదరాబాద్ ఆధ్వర్యంలో మోపాల్ మండలంలోని బోర్గాం.పి ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు విద్యార్థుల కోసం గ్రంథాలయ పుస్తకాలు ర్యాక్ లు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. శంకర్ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి 320d ఆధ్వర్యంలో మంగళవారం నాడు జెడ్పిహెచ్ఎస్ బోర్గం.పి పాఠశాలలో గ్రంథాలయ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిస్టిక్ గవర్నర్ లయన్ అమర్నాథ్ విద్యార్థులలో కలిసిపోయి వారిని ప్రశంసిస్తూ గ్రంథాలయ పుస్తకాలను వినియోగించుకొని చదువులలో రాణించాలని అప్పుడే లయన్స్ క్లబ్ వంటి సంస్థలు అందించే చేయూత సఫలమవుతుందన్నారు. అలాగే పాఠశాల గ్రంథాలయానికి మరో 10 వేలు కూడా ప్రకటించారు. మునుమందు కూడా తమ లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. శంకర్ మాట్లాడుతూ తమ బోర్గా.పి ఉన్నత పాఠశాల 1005 మంది విద్యార్థులతో జిల్లాలోనే ప్రతిష్టాత్మకమైనదని, విద్యార్థులు ఆటల్లో పాటల్లో చదువులో ముందున్నారని తెలియజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి 320d వాళ్లు 50000/- (యాభైవేలు) వెచ్చించి విద్యార్థుల కోసం రెండు పుస్తకాల ర్యాకులు మరియు గ్రంథాలయ పుస్తకాలు అందించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయం చేసి, పాఠశాలకు ఈ నిధులను తెప్పించిన పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు చింతల శ్రీనివాస గుప్త ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సంస్కృతి 320d అడ్వైజర్ సూర్య రాజ్, లయన్ సుజాత సూర్య రాజ్, లయన్ విజయలక్ష్మి, లయన్ సుష్మ, లయన్ శాస్త్రి, లయన్ ప్రవీణ్, లయన్ ఎం సాయిబాబు పాఠశాల ఉపాధ్యాయులు అరుణ్ కుమార శర్మ, సుదర్శనం, వినోద్ కుమార్, లింగయ్య, కిషన్, శ్రీకాంత్, కృష్ణవేణి, శశికళ మొదలగు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# మాతాశిశు సంరక్షణకు అంకిత భావంతో కృషి చేయాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ప్రసవాల సందర్భంగా మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ, నిశిత పర్యవేక్షణ జరపాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతా శిశు మరణాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. ఇటీవలి కాలంలో జిల్లాలో చోటుచేసుకున్న మాతాశిశు మరణాలపై ఒక్కో సంఘటన వారీగా కలెక్టర్ సవివరంగా విచారణ జరిపారు. ఏ ఆసుపత్రిలో సంఘటన చోటుచేసుకుంది, మరణం సంభవించడానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటీ, వైద్య సేవలలో ఏమైనా లోపం జరిగిందా అని వివరాలు ఆరా తీస్తూ, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మాతాశిశు మరణాలు జరగకుండా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ సంఘటన జరిగినా లోతుగా పరిశీలన జరుపుతామని, నిర్లక్ష్యం కారణంగా మరణం సంభవించినట్టు వెల్లడి అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గర్భిణీలకు



క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరుపుతూ, అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. వారు పుట్టింటికి వెళ్ళిన పక్షంలో వారి హెల్త్ రికార్డును అక్కడి అధికారులకు పంపాలని, క్షేత్రస్థాయిలో ఆశాలు, అంగన్వాడీలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోంలలో తప్పనిసరిగా తగిన పరిజ్ఞానం కలిగిన నిపుణులైన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, వైద్య పరీక్షలు, చికిత్సలు అందించే విషయంలో ఎలాంటి లోపం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రక్త హీనత, బీ.పీ పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని, అవసరమైన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తూ, ఎంతో విలువైన నిండు ప్రాణాలు కాపాడాలని సూచించారు.

అంతకుముందు గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని నిబంధనలు పాటిస్తూ, తగిన అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్కానింగ్ ద్వారా పుట్టబోయే శిశువు ఆడ లేదా మగా అని లింగ నిర్ధారణ చేస్తే, పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లకు అనుమతుల జారీ, రెన్యువల్ చేసే సమయంలో పార్కింగ్, ఫైర్ సేఫ్టీ అనుమతులు ఉన్నాయా లేవా అన్నది పక్కాగా పరిశీలించాలని సూచించారు. సంబంధిత శాఖల నుండి నిరభ్యంతర పత్రాలు తెచ్చిన వారికి మాత్రమే అనుమతులు, రెన్యువల్ చేయాలన్నారు. ఈ సమావేశాలలో అదనపు కలెక్టర్ అంకిత్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి పరమేశ్వర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ రవీందర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్వేత, కమిటీ సభ్యుడు బుస్స ఆంజనేయులు, సైకియాట్రిస్ట్ డాక్టర్ విశాల్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత వైద్యాధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

# రాజంపేట కేజీబీవీపీలో కంటి పరీక్షలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో కంటి చూపు స్క్రీనింగ్ ప్రోగ్రామ్ కేజీవిబీ బాలికల హాస్టల్ రాజంపేట నందు కండక్ట్ చేయడం జరిగింది, . బి.హరికిషన్ రావు, ఇట్టి క్యాంప్ నకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్.విజయమహలక్ష్మి ,Rbsడాక్టర్ హరీష్ , తాడ్వాయి MHT మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్ మంజూర్, ఎ ఎన్ ఎం సబితా, స్వప్న, నీరజ, ఆశాస్ పాల్గొన్నారు

# పెద్దమల్లారెడ్డి సొసైటీ పర్సన్ ఇన్చార్జిగా సురేష్ కుమార్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ పర్సన్ ఇంచార్జ్ గా సహకార సీనియర్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఎరువులు, విత్తనాల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటాన న్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మోహన్ గౌడ్ సంఘ సిబ్బంది పాల్గొన్నారు

# మీ డబ్బు మీ హక్కు కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలి

## - అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గడచిన కొన్ని సంవత్సరాలుగా క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం మీ డబ్బు మీ హక్కు ప్రత్యేక కార్యక్రమాన్ని ఆర్బీఐ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే నినాదంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని వివరించారు.

ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధువులు, సమీప ప్రజలకు తెలియజేయాలని




సూచించారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు.. సంబంధిత బ్యాంకు శాఖలను, భీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు, స్టాక్ బ్రోకరేజ్ సంస్థలు ఆన్లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ వివరాలకు సంబంధించిన గుర్తింపు కార్డులు, ధృవీకరణ పత్రాలు సమర్పించి డబ్బులు పొందాలని పిలుపు ఇచ్చారు. కచ్చితంగా నామినీ వివరాలను ఆర్థికపరమైన లావాదేవీల్లో పెట్టాలని, అడ్రస్ మారితే బ్యాంక్ అధి కారులకు తెలియజేయాలని సూచించారు. ఆర్బీఐ ఎల్డీఓ యశ్వంత్ సాయి మాట్లాడుతూ బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్బీఐ ఉద్గమ్ వెబ్సైట్ ద్వారా పొందొచ్చని తెలిపారు. జిల్లా పరిధిలోని బ్యాంకర్లు ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని అర్థం చేసుకొని వీలైనంత త్వరగా ఖాతాదారుల నామినీ లేదా కుటుంబ సభ్యులకు ఈ సమాచారం చేరవేసి డబ్బులు పొందేందుకు క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా హాజరైన వివిధ బ్యాంకుల మరియు ఎల్ఐసి ఖాతాదారుల కుటుంబ సభ్యులకు సెటిల్ మెంట్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, యూబీఐ ఛీఫ్ మేనేజర్ విశాల్, ఎస్బీఐ ఛీఫ్ మేనేజర్లు మహేష్, వేంకటేశ్వర్లు, ఎల్ఐసి నోడల్ అధికారి రవీందర్, కేడిసిసిబి ఏజిఎం మహేష్, బ్యాంకు అధికారులు ప్రశాంత్, ప్రీతమ్, రవీంద్ర, ఎఫ్ఎల్సీ మధు సూదన్, సిఫెల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# జీవలకు నట్టల నివారణ మందులు వేయాలి


**సూర్య మోపాల్**

మేకలు, గొర్రెలు పెంపకం దారులు జీవాలకు నట్టల నివారణ మందులు తప్పని సరిగా వేయించాలని జిల్లా పశు సంవర్ధికశాఖ అధికారి డాక్టర్ ఎం రోహిత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభ్యత్వం ఆధ్వర్యంలో ఈ నెల 31వరకు చేపట్టే నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని బోర్గం (పీ)లో ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాబు రావు, సిబ్బంది రమేష్, శ్రీనివాస్, నరేష్, పోచయ్య, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**సూర్య కోరుట్ల రూరల్**

మండలం పైడిమడుగు గ్రామంలో నూతన గ్రామపంచాయతీ పాలక వర్గం ప్రమాణస్వీకార కార్యక్రమ ంలో బిజెపి గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్ గారిని బిజెపి ఉప సర్ప ంచ్ గాంధారి సుజాత శ్రీనివాస్ ను వార్డు సభ్యులను శాలువాతో సన్మానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ వారితోపాటు బిజెపి బీజేవైఎం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# గోండు గూడెం గ్రామ పంచాయితీ పాలకవర్గాన్ని సన్మానించిన ఎస్టీ హాస్టల్ సిబ్బంది


**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల ంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ గొండుగూడెం పాలకవర్గాన్ని గ్రామానికి చెందిన ఆశ్రమ పాఠశాల సిబ్బంది ఘనం గా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన పాలకవర్గం పాలనలో కొత్తదనం చూపించి గ్రామంలో తమ ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి పనులతో ముం దుకు వెళ్లాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు సర్పంచ్ పురుక దీపకల్పన, పేంద్రం సీతారాం ఉపసర్పంచ్ , వార్డు మెంబర్లు మాధవి శ్యామల, పెంద్రం రాకేష్, పెంద్రం సింధు, చక్రం సత్తావ, చాకటి మణిరత్నం లు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తడగొండ నూతన పాలకవర్గన్ని సన్మానించిన యువజన నాయకుడు దయ్యాల రాజశేఖర్

**సూర్య బోయినపల్లి**



తడగొండ గ్రామ పంచాయతీ ఎన్నికలో గెలుపొందిన నూతన పాలకవర్గం శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న ఐదుసంవత్సరాలో జిల్లాలనే తడగొండ గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలో నడిపించాలని, గ్రామ ప్రథమ పౌరులుగా ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామా ల్లోని సమస్యలు ఎప్పటికప్పుడు ఎల్లవేళలా పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని కోరుకున్న యువజన నాయకుడు దయ్యాల రాజశేఖర్.

# మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా రాజ గోపాల్ రావు

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా తుంగూరు సర్పంచ్ రాజ గోపాల్ రావు ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో మంగళవారం సర్పం చుల ఫోరం ఎన్నిక నిర్వహించారు. మెజారిటీ సర్పంచుల ఆమోదంతో అధ్యక్షునితో పాటు ప్రధాన కార్యదర్శిగా బీర్పూర్ సర్పంచ్ ఎలమట్ల హరీష్, ఉపాధ్యక్షునిగా రంగ సాగర్ సర్పంచ్ బోడ సాగర్, కోశాధికారిగా చర్లపల్లి సర్పంచ్ మసీదు తిరుపతి లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కొమిరే నర్సయ్య, ఎడ్ల సృజన సుశీన్, వినోద లక్ష్మణ్, పూర్క దీప కల్పన రాం చందర్, చిక్రమ్ మారుతీలు ఎన్నికయ్యారు